RNI-TELTEL/2017/72695

22 జూలై 2023

శుభ

# తెలంగాణ

శనివారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :137

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రూ.54 కోట్లే...తనఖా పెట్టి 908 కోట్లకు టోకరా!

### ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఐపీ.!

దేశ చరిత్రలో తొలిసారి

తెలంగాణ బ్యాంకులను గుల్ల చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే..

సకుటుంబ సమేతంగా వందల కోట్ల అప్పులు

వడ్డీతో కలిపి 908 కోట్లకు చేరిన రుణాలు

తిరిగి చెల్లించకుండా బ్యాంకులకు ముప్పుతిప్పలు

ఆస్తుల వేలానికి బ్యాంకుల నోటీసు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విజయ్ మాల్యా... నీరవ్ మోదీ... మెహుల్ చోక్సీ.! ఇది దొంగల బ్యాచ్. బ్యాంకులకు కుచ్చుటోపీ పెట్టి... విదేశాలకు చెక్కేసిన బడా వ్యాపార వేత్తలు వీళ్లు! ఇప్పుడు... 'తెలుగు నీరవ్ మోదీ' ఒకడు బయటపడ్డాడు. బ్యాంకులను ఆయన రూ.908 కోట్లకు ముంచేశారు. ఆయనే... సిగ్గులేని పుట్టపర్తి వైసీపీ ఎమ్మెల్యే దుద్దికుంట శ్రీధర్‌రెడ్డి.! ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సన్నిహితుడు! దుద్దికుంట శ్రీధర్ రెడ్డి 2014లో హిందూపురం లోక్‌సభ స్థానానికి వైసీపీ తరఫున పోటీచేసి ఓడిపోయారు. 2019లో పుట్టపర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన

వివరాలు 2లో..

**నోటీసులు నిజమే.!**

మెసర్స్ సాయిసుధీర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ కెనరా బ్యాంకు నుంచి రుణాలు తీసుకుంది. వాటిని సకాలంలో చెల్లించలేదు. అయితే ఆ కంపెనీకి శాసన సభ్యుడు శ్రీధర్ రెడ్డి హామీదారుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ కంపెనీతో పాటు హామీదారైన శ్రీధర్ రెడ్డి ఆస్తులను ఆగస్టు 18వ తేదీన వేలం వేస్తున్నట్టు ఆ బ్యాంకు ప్రకటించింది.

## ప్రధాని మోదీకి రక్తంతో లేఖ రాసిన యూపీ మంత్రి



- ఉత్తరప్రదేశ్ క్యాబినెట్లో మత్స్యశాఖ మంత్రిగా పనిచేస్తున్న సంజయ్ కుమార్ నిషాద్
- మత్స్యకారుల ప్రయోజనం కోసం కృషి చేయాలని ప్రధానికి విజ్ఞప్తి
- మత్స్యకారుల సమాజానికి తన జీవితం అంకితమని వెల్లడి

వివరాలు 2లో..

## ప్రధాని కావాలనే కోరిక లేదు



- బీజేపీని గద్దె దించడమే తన లక్ష్యమన్న మమత
- బీజేపీని ఇండియా కూటమి ఓడిస్తుందన్న దీదీ
- మణిపూర్ కు కేంద్ర బలగాలను ఎందుకు పంపించలేదని ప్రశ్న

వివరాలు 2లో..

# ఇకనైనా ఆ పని ఆపండి

### కిషన్ రెడ్డినైనా పని చేసుకోనివ్వండి

### సొంతపార్టీ వాళ్లేనాపై కంప్లయింట్స్ చేసిండ్రు

### బీజేపీ అసంతృప్త నేతలపై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

అధ్యక్షుడిగా కష్టపడి పనిచేశా.. ఆ తృప్తి నాకుంది

మోదీ సైతం నా పాదయాత్రను అభినందించారు

కిషన్ రెడ్డి బాధ్యతల స్వీకరణ సభలో బండి సంజయ్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఢిల్లీకి వెళ్లి హైకమాండ్‌కు ఫిర్యాదులు చేయడం ఇకనైనా ఆపేయాలని బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగాలని నేతలకు హితువు పలికారు. రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డిని ప్రశాంతంగా పని చేసుకోనివ్వాలని అన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా బీజేపీ పార్టీ ఆఫీస్‌లో మాట్లాడారు.
తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ప్రతి నాయకుడు, కార్యకర్తలు తనకు సహకరించారని చెప్పారు. చాలా కష్టపడి పనిచేశాననే తృప్తి నాకుంది.. అది చాలు అని వెల్లడించారు. తెలంగాణలో నయా నిజాం పాలనను అంతమొందించాలని, బీజేపీ కార్యకర్తలను కాపాడుకోవాలన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చాలా మంది కార్యకర్తలు లాఠీ దెబ్బలు తిన్నారని, నాన్ బెయిలబుల్ కేసులు వారిపై ఉన్నాయన్నారు. వారు నిజమైన హీరోలని, పాతబస్తీలోని కార్యకర్తలు హీరోలు అని ఆవేదన వ్యక్తంచేశారు. హైదరాబాద్ భాగ్యలక్ష్మి ఆలయం దగ్గర మీటింగ్ పెట్టిన దమ్ము ఎవరికుంది.. కాంగ్రెస్‌కు లేదు, బీఆర్ఎస్‌కు లేదన్నారు. ఈ రెండు పార్టీలు నమాజ్ చేసి సభలు పెడుతాయని విమర్శించారు. కానీ బీజేపీ భాగ్యలక్ష్మి అమ్మవారికి మొక్కి సభ పెట్టినట్లు చెప్పారు. అది చార్మినార్ కాదు.. భాగ్యలక్ష్మి అమ్మవారు కొలువైన భాగ్యనగరమన్నారు. పాత బస్తీ మీది కాదురా.. మాదేరా.. ఏ బస్తీ అయినా మాదేరా అని అన్నారు.
మూర?త్వ, కుటుంబ, నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి నిన్ననే యుద్ధం ప్రారంభించాడన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. గత ఎన్నికల సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడని మండిపడ్డారు. దీనిపై ప్రశ్నించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాటసింగారం వెళ్తుంటే అడ్డుకుని అరెస్టు చేశారని తెలిపారు. కేసీఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గత ఎన్నికల హామీలను కేసీఆర్ నిలబెట్టుకునే వరకు బీజేపీ కార్యకర్తలు విడిచిపెట్టరని అన్నారు.

వివరాలు 2లో..

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన కిషన్ రెడ్డి

కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్, ఈటల, రఘునందన్ రావు తదితరులు

వివరాలు 2లో..

అంతకు ముందు చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కిషన్ రెడ్డి

బషీర్ బాగ్ లో కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు



## మహారాష్ట్ర నుంచి ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్న కేసీఆర్?

- జాతీయ స్థాయిలో రాజకీయాలు చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్న కేసీఆర్
- నాందేడ్ లేదా ఔరంగాబాద్ నుంచి కేసీఆర్ పోటీ చేయాలనుకుంటున్నారని సమాచారం
- మహారాష్ట్ర నుంచి పోటీ చేస్తే జాతీయ స్థాయిలో పార్టీ బలోపేతమవుతుందని కేసీఆర్ భావన

వివరాలు 2లో..



## రాజకీయ కారణాలతోనే వివేకా హత్య..

### వాంగ్మూలంలో షర్మిల కీలక వ్యాఖ్యలు!

- వివేకా హత్యకు ఆర్థిక వ్యవహారాలు కారణం కాదన్న షర్మిల
- అవినాశ్ కుటుంబానికి వ్యతిరేకంగా నిలబడటమే కారణం కావొచ్చని వ్యాఖ్య
- ఎమ్మెల్సీగా వివేకా ఓటమికి అవినాశ్, భాస్కర్‌రెడ్డి, ఇతరులే కారణమని వెల్లడి
- కుటుంబంలో కోల్డ్‌వార్ ఉండేదని వాంగ్మూలం



వివరాలు 2లో..

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోదీవి తప్పుడు ఆరోణలు

- మోదీ బాధ నిజమే అయితే బీరేన్ సింగ్‌ను బర్తరఫ్ చేసి ఉండేవారు: మల్లికార్జున ఖర్గే
- 80 రోజులుగా మణిపూర్ మండిపోతున్నా ప్రభుత్వం నోరు మెదపడం లేదని విమర్శ
- పార్లమెంటులో ఆయన ప్రకటన చేస్తారని దేశం మొత్తం ఎదురుచూస్తోందన్న కాంగ్రెస్ చీఫ్

వివరాలు 2లో..





## ఐటీ ఉద్యోగాల కల్పనలో బెంగళూరును దాటేశాం

- యంగ్ స్టేట్-సవాళ్లు అనే అంశంపై కేటీఆర్ ప్రసంగం
- తెలంగాణ కోసం దశాబ్దాల తరబడి పోరాటం సాగిందని వెల్లడి
- కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సాధించుకున్నామని స్పష్టీకరణ

వివరాలు 2లో..

# రూ.54 కోట్లే...తనఖా పెట్టి 908 కోట్లకు టోకరా!

- మొదటి పేజి తరువాయి

ఏపీ, తెలంగాణ, కర్ణాటకతోపాటు ఆఫ్రికాలోని ఉగాండాలోనూ కాంట్రాక్టులు, వ్యాపారాలు చేస్తున్నారు. బ్యాంకులకు ఆయన 'మోస్ట్‌వాంటెడ్.' ఆయన దర్శనం కోసం బ్యాంకర్లు కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తుంటారు. కానీ ఆయన చిక్కరు.. దొరకరు! వివిధ బ్యాంకులకు రూ.908.20కోట్ల రుణం ఎగవేశారు. రాజకీయ నేపథ్యం, సీఎంతో సాన్నిహిత్యం ఉండటంతో... శ్రీధర్ రెడ్డిని టచ్ చేసేందుకు బ్యాంకర్లు బెదిరిపోతున్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి 2014కు ముందే తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయారు. అయినప్పటికీ బ్యాంకులు ఏం చూసి అన్ని వందలకోట్లు అప్పుగా ఇచ్చాయి? ఆ డబ్బులను ఆయన ఎక్కడ పెట్టుబడులు పెట్టారు? బ్యాంకులకు తిరిగి చెల్లించకుండా ఎందుకు మొఖం చాటేస్తున్నారు? ఈ ప్రశ్నలకు సమాధానాల్లేవ్!

**ఇదీ బతుకు...!**

శ్రీధర్ రెడ్డిది ఉమ్మడి అనంతపురం జిల్లా నల్లమాడ మండలం నల్లసింగయ్యగారి పల్లి స్వగ్రామం. ఆయన తల్లి స్వగ్రామం కడప జిల్లా పులివెందులలోని బలపనూరు! వైఎస్ రాజశేఖరరెడ్డిది కూడా ఇదే ఊరు. శ్రీధర్ రెడ్డి తొలుత కస్టమ్స్ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నారు. ఉద్యోగం వదిలేసి కాంట్రాక్టులు, వ్యాపారాలు మొదలుపెట్టారు. భారీస్థాయి బ్యాంకు రుణాలు తీసుకొని వివిధ రాష్ట్రాల్లో కాంట్రాక్టులు చేపట్టారు. వైసీపీలో చేరి... కీలకనేతగా మారారు. 2014లో హిందూపురం ఎంపీగా పోటీచేసి ఓడిపోయారు. 2019లో పుట్టపర్తి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టు నెలకొల్పారు. ఆయనకు ఎస్ఆర్ ఇంజనీరింగ్ అండ్ ప్రాజెక్ట్స్ పేరిట కంపెనీ ఉంది. ప్రస్తుతం ఇది సాయిసుధీర్ ఇన్‌ఫ్రాగా మారినట్లు తెలిసింది. తెలంగాణలోని బ్యాంకుల నుంచి శ్రీధర్‌రెడ్డి భారీగా అప్పులు తీసుకున్నారని... వడ్డీతో కలిపి ఆ మొత్తం 908కోట్లకు చేరిందని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి. రుణాల కోసం తనఖా పెట్టిన ఆస్తులను వేలం వేస్తామని నోటీసు ఇచ్చినా స్పందించలేదని తెలిసింది. ఇదే విషయాన్ని రిజర్వ్ బ్యాంకుకు నివేదించినట్లు తెలిసింది. తనఖా పెట్టిన ఆస్తులను తక్షణమే వేలం వేయాలని ఆర్‌బీఐ ఆదేశించినట్లు తెలిసింది. ఈ ప్రక్రియను పర్యవేక్షించే బాధ్యతను కెనరా బ్యాంకుకు అప్పగించారు.

**వచ్చేనెల 18న ఆస్తులు ఈ-వేలం**

ఎమ్మెల్యే తనఖా పెట్టిన ఆస్తులపై అధ్యయనం పూర్తిచేసి వాటి భౌతిక స్థితిని గుర్తించాక వేలం ప్రక్రియను ప్రారంభించారు. ఆస్తులు వేలం వేయాలని గత నెల 30న నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఈ నెల 2న అధికారిక ప్రకటన చేశారు. ఆ తర్వాత కూడా ఎమ్మెల్యే స్పందించడం లేదని బ్యాంకింగ్ వర్గాలు తెలిపాయి. తనఖా పెట్టిన ఆస్తుల్లో ఎక్కువగా రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోని భూములు ఉన్నాయి. కర్ణాటకతో పాటు అనంతపురం జిల్లాలో ఇంజనీరింగ్ కంపెనీ పేరిట ఉన్న ఆస్తులను ఆగస్టు 18న ఇ-వేలం వేస్తామని కెనరా బ్యాంకు ఇచ్చిన నోటీసులో పేర్కొంది. అయితే ఈ ఆస్తుల విలువ రూ.54.73 కోట్లు మాత్రమే. కాగా, రుణాల ఎగవేతకు సిద్ధపడ్డ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఐపీ పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిస్తోంది.!

# ఐటీ ఉద్యోగాల కల్పనలో బెంగళూరును దాటేశాం

**హైదరాబాద్ :**యంగ్ స్టేట్-సవాళ్లు అనే అంశంపై తెలంగాణ మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. దశాబ్దాల పోరాటం తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్టు పేర్కొన్నారు. 1950 నుంచి 2014 వరకు దేశంలో అనేక రాష్ట్రాలు ఏర్పడ్డాయని వివరించారు. తెలంగాణను సాకారం చేసుకునేందుకు ఎందరో ఆత్మ బలిదానాలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఓ రాష్ట్రంగా ఏర్పడ్డాక తెలంగాణ గొప్పగా ఎదుగుతోందని, ఐటీ ఉద్యోగాల కల్పనలో బెంగళూరును దాటేశామని అన్నారు. హైదరాబాదులో ఐటీ ఉద్యోగులు 30 ఏళ్లలోపే ఆర్థికంగా స్థిరపడుతున్నారని, ఇళ్లను కొనేస్తున్నారని గర్వంగా చెప్పారు. తెలంగాణలో ఐటీ ఎగుమతుల విలువ రూ.2.14 లక్షల కోట్లు అని కేటీఆర్ వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని రంగాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.

# వైసీపీ ఫైనల్ సర్వే...ఈసారి మార్కులు రాకుంటే...?



వైసీపీ ఫైనల్ సర్వేకు రంగం సిద్ధం చేసుకుంది. ఇప్పటిదాకా చేసిన సర్వేలు ఒక ఎత్తు. ఈసారి చేసేది మరో ఎత్తు అన్నట్లుగా ఉంటుంది ఈ సర్వే అంటున్నారు. ఈ సర్వేను బట్టే టికెట్ల కేటాయింపు ఉంటుందని అంటున్నారు. ఇక ఇప్పటిదాకా అనేక సర్వేలు వైసీపీ వద్ద ఉన్నాయి. ఐ ప్యాక్ టీం సర్వేలు చేస్తోంది. అలాగే పార్టీ పరంగా సర్వేలు, వివిధ ఏజెన్సీల ద్వారా సర్వేలు చేస్తున్నారు. నిఘా వర్గాల నుంచి ఎప్పటికప్పుడు సర్వేలు తీసుకుని అన్నీ కలిపి వడపోసి ఆరు నెలల క్రితం తేల్చినది ఏంటి అంటే దాదాపుగా అరవై మంది దాకా ఎమ్మెల్యేల మీద తీవ్ర వ్యతిరేకత ఉందని. అయితే వారికి టైం ఇచ్చి పనితీరు మార్చుకోవాలని వైసీపీ హై కమాండ్ సూచించింది. అయితే ఇపుడు ఆ టైం కూడా ముగిసింది అని అంటున్నారు. దాంతో ఫైనల్ గా మరో విడత సర్వే చేస్తే పార్టీ ఆదేశాలను ఎంతవరకూ పాటించారు, ప్రజలకు ఎంత మేరకు చేరువ అయ్యారు అన్న దాని మీద అంచనా వస్తుందని వైసీపీ అధినాయకత్వం భావిస్తోంది అని అంటున్నారు. ఈసారి సర్వే మరింత లోతుగా ఉంటుంది అని అంటున్నారు. ఈ సర్వే పూర్తిగా గ్రాస్ రూట్ లెవెల్ లో ఉండబోతోందిట. ఈ సర్వేను పూర్తిగా గ్రామాలలోకి వెళ్ళి చేస్తారు అంటున్నారు. అలాగే అనేక కులాలు వర్గాలు వృత్తుల వారి నుంచి విభిన్న వర్గాల ప్రజల నుంది కూడా అభిప్రాయం తీసుకుంటారు అని అంటున్నారు. ఆ విధంగా ఎమ్మెల్యేలు ప్రజలతో ఎంత మేరకు మమేకం అవుతున్నారు. వారి పట్ల ప్రజల భావన ఎలా ఉంది. అభివృద్ధి మీద జనంలో ఉన్న సంతృప్తి స్థాయి ఏంటి, ప్రభుత్వ పథకాలు కార్యక్రమాల మీద జనం ఏమనుకుంటున్నారు. వ్యతిరేకత ఉంటే ఏ స్థాయిలో ఉంది ఇత్యాది విషయాలు అన్నీ కూలంకషంగా ఈ సర్వే చూపిస్తుంది అని అంటున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న ఈ సర్వే నిఘా వర్గాలు రంగంలోకి దిగాయని అంటున్నారు. అలాగే ఐ ప్యాక్ టీం తో పాటు వివిధ ఏజెన్సీలకు కూడా సర్వే బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. ఈ సర్వే నివేదిక చేతిలో పడగానే వైసీపీ అత్యంత కీలకమైన నిర్ణయాలు తీసుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తుంది అని అంటున్నారు. పనితీరు బాగులేని వారికి ఈసారి ఫైనల్ డెసిషన్ తీసుకుని పక్కన పెట్టేస్తారు అని అంటున్నారు మొత్తానికి ఇపుడు వైసీపీ చేయిస్తున్న ఈ ప్రత్యేక సర్వే పార్టీలో గుబులు పుట్టిస్తోంది అని అంటున్నారు. ఒక విధంగా వైసీపీలో చాలా మంది జాతకాలను తేల్చే సర్వేగానే దీన్ని చూస్తున్నారు. వివిధ ఏజెన్సీలతో పాటు నిఘా వర్గాలు కూడా ఇందులో పాలు పంచుకుంటున్నందువల్ల సర్వేశ్వరులను ప్రసన్నం చేసుకునే వీలు కూడా ఉండదని అంటున్నరు. జనంలో ఉన్న ఒరిజినల్ ఒపీనియం బయటకు వస్తుంది అని అంటున్నారు. మొత్తానికి గుండె దడ పుట్టించేలా ఈసారి సర్వే నివేదిక అయితే ఉంటుంది అని అంటున్నారు.

# ఎన్డీయే కన్వీనర్ గా పవన్ కళ్యాణ్..?



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పొలిటికల్ ఇమేజ్ ని అమాంతం పెంచే ఆలోచనలో బీజేపీ పెద్దలు ఉన్నారా, పవన్ని కేవలం ఏపీకి మాత్రమే కాకుండా మొత్తం సౌతిండియా లెవెల్ లో వాడుకునే ఆలోచన చేస్తున్నారా అంటే ఢిల్లీ వర్గాలలో జరుగుతున్న ప్రచారం మాత్రం అవును అనే వస్తోంది.

పవన్ కళ్యాణ్ ని 2014 తరువాత దాదాపు తొమ్మిదేళ్ల అనంతరం ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్డీయే సమావేశానికి బీజేపీ పిలిచింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఏకైక పార్టీగా జనసేన ఈ మీటింగ్ కి అటెండ్ అయింది. ఆ విధంగా పవన్ పొలిటికల్ స్థాయిని వైసీపీ టీడీపీ బీయారెస్ లతో సరిసమానంగా పెంచే వ్యూహాన్ని బీజేపీ రచించింది. ఇక ఇపుడు రెండవ ఎపిసోడ్ కి బీజేపీ తెర తీస్తోంది అని అంటున్నారు. 2024 ఎన్నికలు బీజేపీకి అత్యంత కీలకం అని వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ సొంతంగా ఫుల్ మెజారిటీని సాధించేది అయితే ఉండదని అంటున్నారు. ఇక ఎన్డీయే మీద బీజేపీ పూర్తి స్థాయిలో ఆధారపడాల్సిన నేపథ్యం ఉంది. దాని కోసమే దేశంలోని చిన్నా చితకా పార్టీలను అన్నింటినీ కలుపుకుని బీజేపీ మొత్తం 38 పార్టీలతో ఎన్డీయే మీటింగ్ ని నిర్వహించింది. ఇపుడు ఎన్డీయేను మరింతగా పటిష్టం చేసేందుకు బీజేపీ కొత్త ఆలోచన చేస్తోంది. నిజానికి ఎన్డీయేకు జాతీయ స్థాయిలో ఒక కన్వీనర్ ఉంటారు. చైర్మన్ హోదాలో పెద్ద పార్టీగా బీజేపీ ఉంటుంది. కానీ ఇపుడు దాన్ని కాస్తా మార్చేసి దేశం మొత్తం మీద ఉన్న రాష్ట్రాలను తీసుకుని ఆరు రీజియన్స్ గా చేసుకుని వాటికి కన్వీనర్లను నియమించాలని బీజేపీ చూస్తోంది అని అంటున్నారు. సౌత్ స్టేట్స్ కి ఒక కన్వీనర్, అలాగే ఈస్ట్ స్టేట్స్ కి మరో కన్వీనర్, మధ్య భారతానికి ఒక కన్వీనర్, ఈశాన్య రాష్ట్రాలకు మరో కన్వీనర్, ఉత్తర భారతానికీ, తూర్పు భారతానికి ఇద్దరు కన్వీనర్లు వంతున మొత్తం ఆరుగురు కన్వీనర్లను నియమించాలని బీజేపీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేస్తోంది అని అంటున్నారు. అలా చూసుకుంటే సౌతిండియాలోని రెండు తెలుగు రాష్ట్రాలు, తమిళనాడు, కర్నాటక, కేరళ, పుదుచ్చేరి వంటివి కలుపుకోని మొత్తం రీజియన్ కి ఒక కన్వీనర్ ఎన్డీయే నుంచి ఉంటారని అంటున్నారు. ఆ కీలకమైన పదవికి పవన్ కళ్యాణ్ పేరుని చాలా సీరియస్ గా బీజేపీ అగ్ర నాయకత్వం పరిశీలిస్తోంది అని అంటున్నారు. సినీ గ్లామర్ ఫుల్ గా ఉన్న పవన్ని కన్వీనర్ గా ఉంచితే ఆయన ప్రచారంతో సౌతిండియా మొత్తం పార్టీని బలోపేతం చేసుకోవచ్చు అని అలాగే ఎన్డీయే మిత్ర పక్షాల విజయం కూడా సాధ్యమవుతుందని భావిస్తోందిట బీజేపీ. ఇక పవన్ కి ఎన్డీయే కన్వీనర్ పదవి ఇస్తే ఆయనతో తెలంగాణాలో కూడా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేయించుకోవచ్చు అని మరో ఆలోచన ఉందని అంటున్నారు.

మొత్తం మీద చూస్తే పవన్ సినీ క్రేజ్ ని యూత్ లో ఉన్న ఫాలోయింగ్ ని ఎన్డీయే కూటమి బలోపేతానికి బీజేపీ వాడుకోవాలని చూస్తోంది అని అంటున్నారు. ఇది ప్రస్తుతానికి ప్రచారంలో ఉంది. తొందరలోనే ఆరుగురు ఎన్డీయే కన్వీనర్ల నియామకం జరుగుతుందని, పవన్ కి సౌతిండియా కన్వీనర్ గా చాన్స్ దక్కడం ఖాయమని అంటున్నారు. పవన్ ఈ బాధ్యతలను తీసుకున్న తరువాత ఎన్డీయే కూటమిలోకి కొత్త పార్టీలను కూడా తీసుకుని వచ్చే పాత్రను కూడా పోషించవచ్చు అని అంటున్నారు. మొత్తానికి అటు జగన్ సీఎం, ఇటు చంద్రబాబు మాజీ సీఎం. పవన్ ని ఎన్డీయే కన్వీనర్ గా ప్రమోట్ చేస్తే వారికి ధీటుగా ఆయన రాజకీయంగా ఏపీలోనూ దూసుకుపోతారని తమ అండదండలు ఎటూ ఉంటాయని బీజేపీ భావిస్తూ ఈ స్కెచ్ గీసింది అని అంటున్నారు.

## ప్రధాని కావాలనే కోరిక లేదు

:విపక్షాల కూటమి ఇండియా తరపున ప్రధాని అభ్యర్థి ఎవరు ఉండొచ్చనే చర్చ పెద్ద ఎత్తున సాగుతోంది. పీఎం పదవి తమకు అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు ఇదే అంశంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ... తనకు పీఎం కావాలనే కోరిక లేదని చెప్పారు. బీజేపీని గద్దె దించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. అల్లర్లతో అట్టుడుకుతున్న మణిపూర్ కు కేంద్ర బలగాలను పంపలేదని మమత విమర్శించారు. పంచాయతి ఎన్నికల తర్వాత ఎన్నో కేంద్ర బలగాలను పశ్చిమబెంగాల్ కు పంపించారని విమర్శించారు. బీజేపీని ఇండియా కూటమి కచ్చితంగా ఇంటికి పంపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మహారాష్ట్ర నుంచి ఎంపీగా పోటీ చేయాలనుకుంటున్న కేసీఆర్?

వచ్చే ఏడాది పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్నాయి. మరోవైపు టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చి జాతీయ స్థాయిలో రాజకీయాలు చేసేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే తెలంగాణను దాటి మహారాష్ట్రలో కేసీఆర్ దూకుడు పెంచారు. మహారాష్ట్రలో ఇప్పటికే పలు భారీ బహిరంగసభలను నిర్వహించారు. ఆ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. ఇంకోవైపు పార్లమెంటు ఎన్నికల్లో మహారాష్ట్ర నుంచి పోటీ చేయాలని కేసీఆర్ భావిస్తున్నారని చెపుతున్నారు. నాందేడ్ లేదా ఔరంగాబాద్ నుంచి పోటీ చేయాలనుకుంటున్నారని సమాచారం. మహారాష్ట్ర నుంచి పోటీ చేస్తే జాతీయ స్థాయిలో పార్టీ బలోపేతమవుతుందని ఆయన భావిస్తున్నారని తెలుస్తోంది.

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోదీవి తప్పుడు ఆరోణలు

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నిజంగానే తీవ్రంగా పరిగణిస్తే తొలుత ఆయన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌ను డిస్మస్ చేయాల్సిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై తప్పుడు ఆరోపణలు చేయడం మాని ముందు మణిపూర్ సీఎంను బర్తరఫ్ చేయాలని కోరారు. మణిపూర్ ఘటనపై ప్రధాని నేడు పార్లమెంటులో ప్రకటన చేస్తారని దేశం ఎదురుచూస్తోందన్నారు. 80 రోజులుగా మణిపూర్ మండిపోతున్నా ప్రభుత్వం నోరు మెదపలేదని, పూర్తి నిస్సహాయంగా ఉండిపోయిందని, ఎలాంటి పశ్చాత్తాపం చెందలేదని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో నేడు పార్లమెంటులో ప్రధాని మోదీ దీనిపై ప్రకటన చేస్తారని దేశం మొత్తం ఆశిస్తోందని ట్వీట్ చేశారు. మోదీ నిజంగానే మణిపూర్ ఘటనపై బాధపడి ఉంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై అసత్య ఆరోపణలు మాని బీరేన్ సింగ్‌ను డిస్మస్ చేసి ఉండేవారన్నారు.

## రాజకీయ కారణాలతోనే వివేకా హత్య..

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుపై వైఎస్ఆర్‌టీపీ చీఫ్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్యకు ఆర్థిక వ్యవహారాలు కారణం కాదని, పెద్ద విషయం ఉందని అన్నారు. రాజకీయ కారణాలతోనే ఈ హత్య జరిగిందని చెప్పారు. ఈ మేరకు గతేడాది అక్టోబర్ 7న సీబీఐకి షర్మిల వాంగ్మూలమిచ్చారు. ఈ నేపథ్యంలో షర్మిలను 259వ సాక్షిగా పేర్కొంటూ కోర్టుకు ఆమె వాంగ్మూలాన్ని సీబీఐ సమర్పించింది. "నా వద్ద ఆధారాల్లేవు కానీ రాజకీయ కారణాలతోనే వివేకా హత్య జరిగింది. హత్యకు కుటుంబ, ఆర్థిక వ్యవహారాలు కారణాలు కాదు.. పెద్ద కారణం ఉంది. అవినాశ్ రెడ్డి కుటుంబానికి వ్యతిరేకంగా వివేకా నిలబడటమే కారణం కావొచ్చు. వారికి అడ్డొస్తున్నారని మనసులో పెట్టుకోవచ్చు" అని తన వాంగ్మూలంలో షర్మిల చెప్పారు. "హత్యకు కొన్ని నెలల ముందు బెంగళూరులోని మా ఇంటికి వివేకా వచ్చారు. కడప ఎంపీగా పోటీ చేయాలని ఆయన నన్ను అడిగారు. ఎంపీగా అవినాశ్ పోటీ చేయకూడదని కోరుకుంటున్నట్లు చెప్పారు. అతడికి టికెట్ ఇవ్వకుండా ఎలాగైనా జగన్‌ను ఒప్పిద్దామని కోరారు" అని వివరించారు. అయితే ఎంపీగా పోటీకి మొదట తాను ఒప్పుకోలేదని, బాబాయ్ పదేపదే ఒత్తిడి చేయడంతో సరే అన్నానని వివరించారు. "ఎంపీగా వివేకా పోటీ చేయకుండా మీపై ఎందుకు ఒత్తిడి తెచ్చారు?" అని సీబీఐ ప్రశ్నించగా.. "బహుశా ఎమ్మెల్సీగా ఓడిపోయినందున ఎంపీగా పోటీకి ఆయన ఆసక్తి చూపకపోయుండవచ్చు. విజయమ్మపై వివేకా పోటీ చేశాక కొంతదూరం పెరిగింది. ఆ కారణంగా ఎలాంటి టికెట్ దక్కకపోవచ్చని వివేకా భావించారు" అని షర్మిల బదులిచ్చారు.

"నాకు తెలిసినంతవరకు ఎమ్మెల్సీగా వివేకా ఓటమికి అవినాశ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొందరు సన్నిహితులే కారణం. కుటుంబంలో అంతా బాగున్నట్లు బయటకు కనిపించినా.. లోపల కోల్డ్‌వార్ ఉండేది" అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## ప్రధాని మోదీకి రక్తంతో లేఖ రాసిన యూపీ మంత్రి

ఉత్తరప్రదేశ్ మంత్రి ఒకరు ప్రధాని నరేంద్ర మోదీకి రక్తంతో లేఖ రాయడం తీవ్ర చర్చనీయాంశం అయింది. నిషాద్ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజయ్ కుమార్ నిషాద్ ఉత్తరప్రదేశ్ లో సీఎం యోగి ఆదిత్యనాథ్ క్యాబినెట్లో మత్స్యశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆయన తాజాగా ప్రధాని మోదీని ఉద్దేశించి రక్తంతో లేఖ రాశారు. మత్స్యకారుల ప్రయోజనాల కోసం తోడ్పాటు అందించాలని కోరారు. తమ నిషాద్ పార్టీ మత్స్యకారుల ప్రయోజనాల కోసమే ఏర్పాటు చేశామని, మత్స్యకారుల సర్వతోముఖాభివృద్ధే తమ పార్టీ ధ్యేయమని వివరించారు. తన జీవితం మత్స్యకారుల సమాజానికి అంకితం అని మంత్రి సంజయ్ కుమార్ నిషాద్ తెలిపారు. కేంద్రం కూడా మత్స్యకారుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇలా రక్తంతో లేఖలు రాయడం డాక్టర్ సంజయ్ కుమార్ నిషాద్ కు కొత్తకాదు. గత యూపీ ఎన్నికల సమయంలోనూ ప్రధానికి, సీఎం ఆదిత్యనాథ్ కు రక్తంతో లేఖలు రాసి అందరి దృష్టిని ఆకర్షించారు.

## ఇకనైనా ఆ పని ఆపండి

- మొదటి పేజి తరువాయి

కిషన్ రెడ్డి అధ్యక్షత బాధ్యతలు తీసుకుంటున్నాడని ఫస్ట్ పేజీలో వస్తుందని భావించి దాన్ని డైవర్ట్ చేసేందుకు పీఆర్సీ అంటూ చెబుతున్నాడని అన్నారు. కేసీఆర్ దరిద్రం మొఖాన్ని ఫస్ట్ పేజీలో చూపించాలనుకుంటున్నాడని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయ్ అని, అందుకే.. కేసీఆర్ నటించడం కాదు.. జీవిస్తున్నాడన్నారు. ఇవ్వాళ కేసీఆర్.. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్‌తో ప్రచారం చేయిస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీకి సిగ్గుండాలని మండిపడ్డారు.

## బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన కిషన్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి ఈరోజు బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్యేలు చింతల ప్రభాకర్ రెడ్డి, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు చార్మినార్ వద్ద ఉన్న భాగ్యలక్ష్మి అమ్మవారిని కిషన్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక కార్యకర్త ఇచ్చిన ఖడ్గాన్ని ఆయన ఎత్తి చూపారు. అక్కడి నుంచి బషీర్ బాగ్ లోని కనకదుర్గ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# బిఎస్పీ ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ

● బహుజన్ సమాజ్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ దేవరకొండలో మహిళా నాయకుల ఆధ్వర్యంలో మహిళల రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయండి జరుగుతుందని నియోజకవర్గ నాయకులు అందుకు సంబంధించిన గోడపత్రికలను ఆ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు మొగులయ్య గారి ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ మహిళ కన్వీనర్ సహాని, కొండలలిత,ముదిగొండ మొగులయ్య చింతపల్లి మండల అధ్యక్షులు, బీఎస్పీ సీనియర్ నాయకులు రాజారావు గారు,బివిఫ్ నియోజకవర్గ కన్వీనర్ భరత్, సైదులు, ఎస్ఎస్సి నియోజకవర్గ నాయకులు మధు మరియు చింతపల్లి మండల కార్యకర్తలు వెంకటేష్, శ్రీకాంత్ గ్రామ శాఖ అధ్యక్షుడు, మధు, అంబేద్కర్, మధు, శ్రీశైలం, మల్లేష్, బన్నీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ ని కలిసిన ఉద్యమ నేత.

బానోతు. రామన్న నాయక్.



**గూడూర్ మహబూబాబాద్ శుభ తెలంగాణ :**తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధనకై పాటుపడిన ఉద్యమకారుడు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్. అనీ తెలంగాణ కార్య సాధనకై అహర్నిశలు పాటుపడిన గూడూరు మండలం తెలంగాణ ఉద్యమ నేత బానోతు రామన్న నాయక్ ఎంపీ వినోద్ ను కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికీ మర్చిపోదని వారు లేనిదే తెలంగాణ సాధించే వాళ్ళము కాదని వారి గుర్తింపు వారికి ఉంటుందని ఎంపీ వినోద్ రామన్న నాయక్ కు భరోసా ఇచ్చారు. తెలంగాణ లోనే కాదు అతని మండలలో ఉన్న ప్రతి గ్రామాలలో కూడా ప్రతి సామాజిక కార్యక్రమంలో తెలంగాణ ప్రజల కొరకు పాటుపడుతూ ప్రజల యొక్క సమస్యలను పాల్పంచుకొని వారికి తగిన విధంగా సమస్యలను తీర్చిన ఏకైక నాయకుడని ఎంపీ వినోద అన్నారు.

# ఆందోళనలో అన్నదాతలు...

**బచ్చన్నపేట మండల శుభ తెలంగాణ :**





గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి బచ్చన్నపేట మండలంలోని వేసిన పంటలు నీట మునిగాయి. గత కొంతకాలంగా వర్షం కోసం ఎదురుచూసిన రైతన్నలకు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలన్నీ నీటమునిగాయి. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వర్షాలకు ఆందోళన చెందిన రైతులు ప్రస్తుతం భారీ వర్షాలకు పంటలు మునిగి తీవ్ర మనోవేదన గురవుతున్నారు. వర్షం కారణంగా వస్తున్న వరదతో పలు చోట్ల రోడ్లు ధ్వంసం అయ్యాయి.

నాటు వేసిన పొలంలో ఇసుక కప్పేసింది...
– రైతు వైలి శివప్రసాద్ రెడ్డి, కొడవటూర్...

వర్షాలు ప్రారంభం కాకముందే వరి నాటు వేసినాను. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు పొలం గట్లు తెగిపోయి సగం పొలంలో మట్టి కప్పి వేయడంతో నాటు వేసిన వరి పూర్తిగా ధ్వంసం అయింది. ఎక్కువ మొత్తంలో నష్టం జరిగింది. పంట పొలం ఇసుక కుప్పలుగా మారింది. ఎం చేయాలో అర్థం కాని పరిస్థితి ఉంది.

# నిజామాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్,ఆర్మూర్ నూతన ఎసిపి కి మంత్రి వేముల శుభాకాంక్షలు





**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా నూతన అడిషనల్ కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన యాదిరెడ్డి, ఆర్మూర్ నూతన ఎసిపి గా బదిలీపై వచ్చిన ఎం.జగదీశ్వర్ శుక్రవారం నాడు వేల్పూర్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఇరువురికి మంత్రి వేముల శుభాకాంక్షలు తెలిపారు.

# ఐక్య పోరాటాలతోనే రైతాంగ సమస్యలకు పరిష్కారం

● అఖిల పక్ష సమావేశంలో నాయకులు



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 22**
21సిపిటి01: సమావేశంలో మాట్లాడుతున్న నల్లమడ రైతుసంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు
21సిపిటి02: సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు

చిలకలూరిపేట:ప్రజలందరికి ఆహారాన్ని అందిస్తున్న రైతులను ఆదుకొనేందుకు ప్రభుత్వాలలో చిత్తశుద్ధి లోపించిందని ఫలితంగా రైతు వ్యవసాయానికి దూరమవుతున్నాడని అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు ఆరోపించారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, రైతు సంఘాల నాయకులు ఈ సమావేశంలో హాజరయ్యారు. ఈ సమావేశానికి పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర రైతు సమ్మెళనం కార్యక్రమంలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా రైతు పోరాటాలకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఇంతవరకు అమలుకు నోచుకోలేదన్నారు. మరోప్రక్క ప్రతి సంవత్సరం సాగు ఖర్చులు పెరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. . కౌలు రైతులు కూడా వ్యవసాయం చేయలేని దుస్థితి ఏర్పడిందని వివరించారు. . ఈ దశలో రైతులు, కౌలు రైతులందరిని ఆదుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో మన రాష్ట్రంలో ప్రతి రైతుకు ఎకరానికి రూ. 10 వేలు సాగుసాయం అందించాలని డిమాండ్ చేశారు. సన్నకారు రైతులు, కౌలు రైతులు అత్యధికులు రుణభారం అధికమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు నివారించడానికి 2 ఎకరాల వరకు సాగుచేస్తున్న ప్రతి రైతుకు రూ. 20 వేల వరకు పెట్టుబడి సాయం ఇవ్వాలని . రెండు ఎకరాలకు పైబడిన వారందరికి ప్రతి ఎకరాకు రూ 10 వేల చొప్పున సాయం అందించాలని, డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలన్నారు. . పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొనిఅన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90శాతం సబ్సిడీతో అందించాలన్నారు. మరోవైపు రైతులు సాగునీటి కోసం రోడ్డెక్కి వినదిస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైయినా లేదని, గుంటూరు ఛానల్ పొడిగించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల అమానుషంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్య ఉద్యమాలతో రైతుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటామని తెలిపారు. సమావేశంలో నల్లమడ రైతు సంఘం కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహనరావు, తెలుగురైతు నాయకులు నాగ పూర్ణచంద్రరావు, కిసాన్ సెల్ నాయకులు మిరియాల వెంకటరత్నం, రైతుసంఘం నాయకులు బొల్లు శంకరరావు, సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామసుబ్బాయమ్మ, కాంగ్రెస్ పార్టీ నియోకవర్గ ఇన్‌చార్జి ఎం రాదాకృష్ణ, సీపీఎం నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర్లు, బీఎస్పీ నాయకులు నల్లపు కోటేశ్వరరావు, వివిధ ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, రైతు సంఘాల నాయకులు పేలూరి రామారావు, సుంకర హరిబాబు, గొట్టిపాటి రామారావు, అడపా మోహనరావు, షేక్ అల్లాబక్షు, వంజా ముత్తయ్య, ఆరాధ్యుల రామకృష్ణ, బి భగత్‌సింగ్, చంద్ర కొండలరావు పి లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు:నాగార్జున రెడ్డి



**శుభ తెలంగాణ మార్కాపురం జూలై21:**మార్కాపురం పట్టణం 19,20 వార్డ్ సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మార్కాపురం శాసన సభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో సంక్షేమం ముందంజలో ఉందని అన్నారు అదేవిధంగా జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే 11 రకాల సర్టిఫికెట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించే మహొత్తర కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదని అన్నారు అదేవిధంగా ప్రతి పేదవాడికి నేరుగా ఖాతాలో డబ్బులు జమ చేయడం సంక్షేమాన్ని నేరుగా వారికి అందించడం సచివాలయాల వ్యవస్థ ద్వారా గ్రామంలోనే ప్రతీ కార్యక్రమాన్ని అందిస్తున్నారని అన్నారు 2024లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీటిసి, మండల కన్వీనర్,సచివాలయం కన్వీనర్,మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిమానం కోల్పోయిన వైకాపా ఎన్నికల్లో లబ్ధి కోసం అడ్డదారులు

**ఓటరు ముసాయిదా జాబితాను సక్రమంగా పరిశీలించాలి**

**ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెదేపా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ప్రత్తిపాటి**

**పల్నాడు జిల్లా శుభ తెలంగాణ : జూలై 21:** ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెదేపా గెలుపే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు పనిచేయాలని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఓటరు ముసాయిదా జాబితాను సక్రమంగా పరిశీలించాలని తెదేపా శ్రేణులకు సూచించారు. గురువారం చిలకలూరిపేట నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో రియల్ టైమ్ స్ట్రాటజీ, ఓటర్ల జాబితా పరిశీలన, హౌస్ మ్యాపింగ్ తదితర అంశాలపై నాదెండ్ల, చిలకలూరిపేట గ్రామీణ మండలాలకు చెందిన తెదేపా క్లస్టర్, యూనిట్ బాధ్యులు, బూత్ కన్వీనర్లు, ఏజెంట్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఆగస్టు 21 వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి బూత్‌కు వెళ్లి ఓటు నమోదు కార్యక్రమం చేపడుతున్నారని.. నూతన ఓటరు జాబితా తయారీలో తెదేపా నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, బూత్‌లెవెల్ ఏజెంట్లు సమష్టిగా పాల్గొనాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరు జాబితాలోని పేర్లను క్షుణంగా పరిశీలించాలన్నారు. తెదేపా సానుభూతిపరుల ఓటర్లను తొలగించడం, గ్రామాల్లో లేని కొత్త ఓటర్లను చేర్చడం వంటివి గమనించాలన్నారు. అభ్యంతరాలు ఉన్నచోట అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని ప్రత్తిపాటి సూచించారు. ఎన్నికల్లో బూత్ స్థాయి ఏజెంట్లే కీలకమని.. ఓటర్ల జాబితా తయారీలో బూత్ స్థాయి ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. బూత్‌లెవెల్ ఏజెంట్లు ఆయా బీఎల్‌వోలతో కలిపి పనిచేయాలని.. ఇంటింటి సర్వే చేసి అర్హులైన నూతన ఓటర్లను గుర్తించి జాబితాలో చేర్చడం, డబుల్ ఎంట్రీలు, చావులు ఉంటే అలాంటి ఓటర్లను తొలగించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న పోలింగ్ కేంద్రాల ఏజెంట్లందరూ ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించాలని ప్రత్తిపాటి సూచించారు. దొంగ ఓట్లు ఎక్కించడం, ఓటరు జాబితాలో వైకాపా చేస్తున్న అక్రమాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజాభిమానం, విశ్వాసం కోల్పోయిన వైకాపా ఎన్నికల్లో లబ్ధి కోసం అడ్డదారులు వెతుకుతోందని ప్రత్తిపాటి ఆరోపించారు. ఇటీవల యడ్లపాడు మండలంలోని లింగారావుపాలెం గ్రామంలో నివాసం ఉండని %ఎ.ం.తీ.ఏ.జూ% సానుభూతిపరుల ఓట్లను సుమారు 350 మందిని చేర్పించడం జరిగిందని, అలాగే తెలుగుదేశం సానుభూతిపరుల ఓట్లను గ్రామంలో నివసించడం లేదన్న కారణాన్ని చూపి 250 ఓట్లను తొలగించడం జరిగిందని, అలాగే ఒకే వ్యక్తి పేరుమీద 50 ఓట్లకుపైగా ఫారం–7 లను నిబంధనలకు విరుద్ధంగా దాఖలు చేయడం జరిగింది.లింగారావు పాలెంలో జరిగిన ఈ అవకతవకలపై కేంద్ర ఎన్నికల సంఘానికిఫిర్యాదు చేయడం జరిగిందని ఈ సంధర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. ఇటువంటి అరాచక, అవినీతి పాలనపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రముఖపాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గం పరిశీలకులు దాసరి ఉషారాణి , నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు , పల్నాడు జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి , చిలకలూరిపేట రూరల్ మండలం అధ్యక్షులు జువ్వాజి మదన్మోహన్ , నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ , ఎడ్లపాడు మండలం అధ్యక్షులు కామినేని సాయిబాబు, కందిమల్ల రఘు రామారావు , సుబ్బారావు , కోడే హనుమంతరావు, మద్దూరి శ్రీనివాసరెడ్డి , మద్దినీడు శివరామకృష్ణ, పిల్లి స్టీఫెన్ కరుణాకర్ , చేవూరి కృష్ణమూర్తి , మురకొండ మల్లిబాబు , పార్లమెంట్ ఆఫీస్ భూక్య రవి పలువురు నాయకులు విచ్చేసారు.



# గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో

2 ఉచిత అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదానం



**శుభ తెలంగాణ : (చిలకలూరిపేట )జులై 22:**గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని యన్ ఆర్ టి సెంటర్ రైతు బజార్ ఎదురు గల ఉచిత అన్నా క్యాంటీన్ –1 మరియు కళామందిర్ సెంటర్ నందు గల ఉచిత అన్న క్యాంటీన్ –2 నందు జూలై 21 శుక్ర వారం నాడు పేద వారికి ఉచితంగా భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో నాదెండ్ల మాజీ ఎంపిపి కాటా శ్రీధర్, షేక్. బాజి వలి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, షేక్ అబ్దుల్ మజీద్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి, పుల్లగూర సునీల్ యడ్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ సెక్రటరీ, మాజీ కౌన్సిలర్లు గాలం కోటేశ్వరరావు, దగ్గుమల్లి కోటేశ్వరరావు,కాంద్రు సాయిక్రిష్ణ, పండు శ్రీను, ఖాదర్ వలీ,చుండి సురేష్, కె.వసంత్ తదితరులు

# వేద స్కూల్లో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా జూలై 21 :**చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్లో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రార్థన అసెంబ్లీ కార్యక్రమంలో చదరంగం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమములో భాగంగా పాఠశాల డైరెక్టర్ గిరి పెర్షి స్వరూప విద్యార్థులను ఉద్దేశించి చెస్ గురించి చదరంగం1966 నుండి జూలై 20న అంతర్జాతీయ చదరంగ దినోత్సవం జరుపుకోవాలని కాక చరిత్రలో అత్యంత పురాతనమైనది మరియు అత్యంత ప్రాచుర్యం పొందిన ఆటలలో ఒకటైనది. ఈరోజును అంతర్జాతీయ చెస్ దినోత్సవం గా యూనెస్కో ప్రతిపాదించింది. దీనిని 178 దేశాలు జరుపుకోవాలని 2019లో ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ సత్య దీప్తి చదరంగం మానసికమైన ఆరోగ్యము కలిగిస్తుంది. అలాగే చిన్నపిల్లల్లో జ్ఞాపకశక్తిని పెంచుతుంది. " మెదడుకు మేత" అనేది అక్షర సత్యం చేస్తుంది చదరంగమే అని తెలియజేశారు. అంతేకాక ఇది దేశాల మధ్య సమానత్వం పరస్పర గౌరవం మరియు అవగాహనను ప్రోత్సహిస్తుంది. చదరంగంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన క్రీడాకారులు విశ్వనాథ్ ఆనంద్, కోనేరు హంపి లాంటివారు ఎందరో ఉన్నారు. ఈ సందర్భంగా చదరంగ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ డి. వాణి , వ్యాయామ ఉపాధ్యాయులు పి. మనోహర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జయభేరి పార్క్ కాలనీలకు మోక్షం ఎప్పుడు.......?




- ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలకు కాలనీలలో నిండిన వర్షపు నీరు.
- వర్షపు నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు.
- కాలువలు కబ్జాలు కావడంతో కాలనిలో నీరు చేరుతుంది:- కాలనీ వాసులు.
- కాలనీ సమస్యలు కేవలం వినతి పత్రాలకే పరిమితం.
- కానరాని స్థానిక వార్డు కౌన్సిలర్.

**శుభ తెలంగాణ కొంపల్లి జులై-22)** గత మూడు రోజులుగా కురుస్తున్నా వర్షానికి కాలనీలలో నీరుచేరడంతో అక్కడి కాలనీ వాసులు బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. పలు జిలాలల్లో చెరువులు. కుంటలు. పొంగిపొర్లడంతో పాటు రాకపోకలు పూర్తగా మూతపడాయి. ఇదిలా ఉంటే మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజిక వర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జయభేరి పార్క్ కాలనీలో పూర్తిగా వర్షపునీరు రోడ్లపైకి రావడంతో కాలనీలు నీటితో మునిగిపోయాయి. సమాచారం అందుకున్న కాలనీ వాసులు అక్కడికి చేరుకొని పర్యవేక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి వర్షాకాలం వస్తే ప్రాణాలు గుపిట్లో పెట్టుకొని బ్రతకాల్సి వస్తుందని కాలువలు కబ్జాలు కావడంతో వర్షపు నీరు కాలనీలోకి వస్తుందని ఈ నీటిలో విషపురుగులు మరియు పాములువంటివి రావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఎక్కడ మ్యాన్ హెూల్ ఉందో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియని స్థితిలో ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన చెందారు. స్థానికంగా ఉన్న కౌన్సిలర్ సమస్యల పట్ల పట్టించుకోవడం లేదని శాశ్వత పరిష్కారం చేసి తమను కాపాడాలని వారు కోరారు. ఇప్పటికే ఎన్నోసార్లు కాలనీ సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన అవి కేవలం ఇవ్వడం వరకే పరిమితం తప్ప సమస్యలను తీర్చేదిశగా ఎవ్వరు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. తూతూ మాత్రంగా వచ్చి అప్పటి వరకు చూసి మల్లి ఎవ్వరు కానరారని మండిపడ్డారు. ఇకనైనా కాలనీల్లో పర్యటించి కాలనీ సమస్యపై దృష్టి సారించి తమని నీటి సమస్యల నుండి ఆదుకోవాలి అధికారులను కాలనీ వాసులు కోరారు. ఈ పర్యవేక్షణలో జయభేరి పార్క్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్. సభ్యులు తో పాటు కృతి హెూమ్స్ సొసైటీ సభ్యుల మహిళలు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ గారి ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో 2 ఉచిత అన్న క్యాంటీన్లలో ఉచిత అన్నదానం



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 21:**గౌరవనీయులైన శ్రీ భాష్యం ప్రవీణ్ ఆర్థిక సహకారంతో నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలోని యన్ ఆర్ టి సెంటర్ రైతు బజార్ ఎదురు గల ఉచిత అన్నా క్యాంటీన్ -1 మరియు కళామందిర్ సెంటర్ నందు గల ఉచిత అన్న క్యాంటీన్ -2 నందు జూలై 20 గురు వారం నాడు పేద వారికి ఉచితంగా భోజన వసతి కల్పించారు.
ఈ కార్యక్రమంలో నాదెండ్ల మాజీ %వీర్రా% కాటా శ్రీధర్, %ంఎ%. బాజి వలి మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, షేక్ అబ్దుల్ మజీద్ జిల్లా తెలుగు యువత కార్యదర్శి, పుల్లగూర సునీల్ యడ్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ సెక్రటరీ, మాజీ కౌన్సిలర్లు గాలం కోటేశ్వరరావు, దగ్గుమల్లి కోటేశ్వరరావు,కాంద్రు సాయిక్రిష్ణ, పండు శ్రీను, ఖాదర్ వలీ, చుండి సురేష్, కె.వసంత్ తదితరులు పాల్గొన్నారు

# జగనన్న సురక్ష ప్రోగ్రాం..



**శుభ తెలంగాణ (చిలకలూరిపేట )జులై 21 :**13,14, 17 వార్డులో జగనన్న సురక్ష ప్రోగ్రాం తొమ్మిదవ సచివాలయం 13 వ వార్డులో జరిగినది.
ఈ సంధర్భం గా 3 వార్డు ల ప్రజలకు (కక్షిదారులకు ) జగనన్న సురక్ష పధకం ద్వారా జరిగిన మేలు ను కౌన్సిలర్లు వివరించారు, ప్రజల చేతికి సర్టిఫికెట్స్ అందించ్చారు.సుమారు 25 మందికి కొత్త రేషన్ కార్డు లను మంజురు చేశారు.ఆధార్ ప్రత్యేక కేంద్రం ను ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ గారు మున్సిపాలిటీ కమిషనర్ గారు, మునిసిపల్ సిబ్బంది,%ూజు% లు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది ,మైనార్టీ డైరెక్టర్ దరియవలి గారు,3 వార్డు ల కౌన్సిలర్లు మీరాబి గారు,జామిల గారు, పుల్లగూర అనురాధ గారు మరియు సచివాలయ అడ్మిన్స్, సిబ్బంది, ప్రజలు పాలుగోన్నారు..

## ఓటరు జాబితా నమోదు సవరణపై శిక్షణ ఖచ్చితమైన సమాచారం సేకరించాలి

తాసిల్దార్ వివేక్




**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**ఓటరు జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే కచ్చితంగా ఆధారాలు సేకరించాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారి వివరాలు, మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా తొలగించాలని, గరుడ యాప్ లో వివరాలు నమోదు ప్రక్రియ సరిచూసుకోవాలని స్థానిక తహసిల్దార్ వివేక్ అన్నారు.
శుక్రవారం రైతు వేదికలో పోలింగ్ స్టేషన్ బూత్ లెవెల్ అధికారులతో ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అంగన్వాడి టీచర్లు. వీఆర్ఏలు నరసింహుల పేట. దంతాలపల్లి ఓటర్ జాబితా నమోదు సవరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ
ఈ శిక్షణ తీసుకున్న అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ లు బూత్ లెవెల్ ఆఫీసర్స్ కు, బూత్ లెవెల్ సూపర్వైజర్ కు శిక్షణను ఇవ్వనిన్నట్టు తెలిపారు. రెండవ సమ్మరీ రివిజన్ 20-23 ఓటర్ జాబితా తయారు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల సౌకర్యాలు తనిఖీ చేయాలన్నారు. రివిజన్ ప్రక్రియలో బూతు అధికారులు ముఖ్యపాత్ర వహించాలని, ఓటర్ జాబితాను నవనీకరించడం శుద్ధి చేయడం కోసం వారికి కేటాయించిన ప్రాంతానికి సంబంధించిన వాస్తవ విషయాల ద్వారా క్షేత్రస్థాయి సమాచారం సేకరించి పొందుపరచడంలో కీలకపాత్ర వహించాలన్నారు. తద్వారా స్పష్టమైన ఓటు జాబితా సిద్ధమవుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో
డిప్యూటీ తాసిల్దార్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలు ఊరి చివర్లో నే ఎందుకు ఉండాలి మంత్రి రజిని: పెంటేల బాలాజి



**శుభ తెలంగాణ చిలకలూరిపేట) జులై 21:**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సిద్దాంతం ప్రకారం కుల, మత ,వర్గ భేదాల ఆధారంగా ఒకరిని ఎక్కువ మరొకరిని తక్కువ చేసి మాట్లాడకపోవడమే కదా సామాజిక న్యాయం.జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు పెంటేల బాలాజీ ఒక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా పెంటేల బాలాజీ మాట్లాడుతూ
రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మరో అంబేద్కర్ గా చెప్పుకుంటారు, ఎస్ సి, ఎస్టీ, బిసి మైనారిటీల పక్షపాతి అని చెప్పుకుంటారు, కానీ చిలకలూరిపేట మంత్రి మాత్రం తమ సామాజిక వర్గాలకు ఒకలాగా మిగతా సామాజిక వర్గాలకు ఇంకొకలాగా వ్యవహరిస్తున్న తీరు రాజ్యాంగ వ్యతిరేకం. రాష్ట్ర ముఖ్యమంత్రి చిలకలూరిపేట రూరల్ పరిధిలోని ఫ్యామిలీ డాక్టర్స్ ఆవిష్కరణ సభలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన విడదల రజిని నియోజకవర్గంలోని కొన్ని సామాజిక వర్గాల ప్రజలకు సంబంధించి కొన్ని కోరికలు కోరారు. ఆ కోరికలలో ముఖ్యంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్, బీసీ కమ్యూనిటీ హాల్, కాపు కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కొరకు ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి మంత్రి కోరికలను నెరవేరుస్తామని అన్నారు, కానీ మంత్రి విడదల రజని కాపు సామాజిక వర్గానికి సంబంధించిన భవనానికి 67 సెంట్లు, బీసీ సామాజిక వర్గానికి సంబంధించిన భవనానికి 53 సెంట్లు, ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి తూర్పు మాలపల్లి లోని వారి రిజర్వ్ స్థలం 20 సెంట్లు లో భవనం కట్టిస్తామని చెప్పటం, అది మున్సిపల్ కౌన్సిల్లో పెట్టడం జరిగింది, మంత్రి కుల రాజకీయం లోఎస్సీల మనోభావాలను దెబ్బతిసారు, బిసి లకు అన్యాయం చేశారు, వైస్సార్సీపీ ప్రభుత్వం మరియు మంత్రి విడదల రజిని కేవలం ఎస్సీల్ని ఓటు బ్యాంకు గానే చూస్తున్నారు గాని వృద్ధిలోకి తీసుకు రావటానికి సామాన్యాయం కల్పించటానికి మనసోప్పడం లేదు, ఎస్సీ కాలనీలు పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో, ఊరు చివరలో ఉంటాయి. అదే విధంగా వీరి కమ్యూనిటీ భవనాలు ఊరి చివరలో ఉండాలనే నినాదంతో మంత్రి విడదల రజని వ్యవహరిస్తుంది. కాపులకు ఒక న్యాయం, బీసీలకు ఒక న్యాయం. ఎస్సీలకొక న్యాయమా, ఎస్సి లు అంటే ఎందుకు అంత చులకన, కులాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న చిలకలూరిపేట మంత్రి. జనసేన పార్టీ ఎస్సీ సోదర సోదరీమణులు బిసి లకు అండగా ఉంటుంది. పవన్ కళ్యాణ్ గారు అన్ని కులాలను సమాతరంగా చూస్తారు, రాబోయేది జనసేన ప్రభుత్వంమే, జనసేన ఎస్ సి సామాజిక వర్గానికి, బిసి సామాజిక వర్గానికి ఎప్పుడూ పూర్తి అండగా ఉంటుంది, ఎస్ సి లకు ఊరులోనే మిగతా కులాలతో సమానంగా స్థలం కేటాయించి కమ్యూనిటీ భవనం కట్టించాలి. ఎస్సీలకు కూడా 60 సెంట్లు స్థలం కేటాయించాలి. అది జరగక పోతే వారికి అండగా పోరాడటానికి సిద్ధం అని పెంటేల బాలాజి డిమాండ్ చేశారు.
గత ప్రభుత్వం హయాంలో ఆ స్థలం అంతా టౌన్ హాల్ గా నిర్ణయించారు, గత ప్రభుత్వ హయాంలో కులాలకు, మతాలకు తేడాలేని విధంగా టౌన్ కమ్యూనిటీ హాల్ ప్రపోజల్ తో ముందుకు వెళ్ళింది. అయితే దానికి విరుద్ధంగా ఇప్పుడున్న ప్రభుత్వం దాని రద్దు చేస్తూ కాపు భవనం, బీసీ భవనం ఎస్సీ భవనం అని కులాలను విడగొడుతూ అందులోను ఎస్ సి వర్గాన్ని అనగత్రొక్కే విధంగా ప్రవర్తిస్తున్నారు, ఎస్ సి లు అంటే మాత్రం ఎందుకు అంత చులకనా భావం, టౌన్ హాల్ సంబంధించిన స్థలం మొత్తంసర్వే చేయించి ఆ స్థలంలో ఎస్సీ, బీసీ ,కాపులకు సమానంగా భవనాలు ఒకే చోట ఉండే విధంగా చూడాలి, లేనిచో ఎస్ సి సోదరులకు మరియు బిసి సోదరులకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ తరుపున అండగా ఉండి పోరాటం చేస్తానని తెలిపారు, ఎస్ సీ లను కేవలం ఓటు బ్యాంకు గా వాడుకుని వారిపై ఈ ప్రభుత్వం చేయని దాష్టికం లేదు, వైజాగ్ లో డాక్టర్ సుధాకర్ని మాస్క్ లేవన్నారని చిత్రహింసలు చేసి పిచ్చి వాడిగా ముద్రించి చనిపోయేలా చేశారు, ఎమ్మెల్సీ అనంతబాబు స్వయంగా %ంఎ% సామాజిక వర్గానికి చెందిన తన డ్రైవర్ ని చంపి శవాన్ని డోర్ డెలివరీ చేశారు, దళిత సోదరీలపై అఘాత్యాలు చేసినా ఏ ఒక్క దళిత నాయకులు నోరు మెదపలేని పరిస్తులలో ఈ ప్రభుత్వం యొక్క పనితీరు ని ప్రజలు గమనించలని, ఇలాంటి చేత గానీ మంత్రిని, ముఖ్యమంత్రిని గద్దె దింపాలని పెంటేల బాలాజి విమర్శించారు.

# యాదమ్మకి సూర్యశ్రీ ట్రస్టు ఆర్ధిక సహాయం!




**శుభ తెలంగాణ ఒంగోలు జూలై21:** హైదరాబాదులో నర్సింగ్ చదివే నిరు పేదరాలు యాదమ్మకి సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ప్రావస భారతీయుడు సుమంత్ మద్దులూరి సహకారంతో రూ. 24,500 ఆర్థిక సాయం అందించారు.సంస్థ కార్యాలయంలో యాదమ్మకి ట్రస్టు చైర్మన్ సయ్యద్ షహనాజ్ , ఎస్ కే సర్దార్ భాష చేతులు మీదగా డబ్బు అందజేసి షేక్ సర్ధార్ భాష మాట్లాడుతూ..యాదమ్మకి
తండ్రి లేదని, తల్లి కూలి పనులు చేసుకుంటూ కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు .చదువుకి పేదరికం అడ్డురాదన్నట్లు యాదమ్మ ఇంటర్లో 80% మార్కులు సాధించి ప్రతిభ చూపించిందన్నారు. కానీ పై చదువులకు డబ్బులేక ఇబ్బంది పడుతుంటే దాతల సహకారంతో తాము ఈ ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. గతంలో కూడా ఒకసారి మెస్ కాలేజీ ఫీజు నిమిత్తం 42000 సహాయం చేసినట్టు సహాయం చేసినట్టు తెలియపరిచారు అందించిన వారిలో ట్రస్ట్ చైర్మన్ షేక్ షహనాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు.



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోనీ, ఒకరికొకరు నోరు తిప్పి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ జన్మదినం వేడుకలలో మండల అధ్యక్షుడు లూనావత్ రమేష్ నాయక్ మాట్లాడుతూ మల్లికార్జున కర్వే జాతీయ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతమై రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి నమ్మకం ఉందని కాంగ్రెస్ పార్టీ సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కత్తి స్వామి,రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎండి యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, మండల యూత్ అధ్యక్షులు చంటి స్వామి, వార్డు సభ్యులు రాస మల్ల యాకయ్య, సిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలమందల శ్రీనివాస్, సిటీ యూత్ అధ్యక్షులు మండల మల్లేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్, మండల సీనియర్ నాయకులు సుర గంగయ్య, మండల చంద్రయ్య ధారావత్ కిషన్, సూర శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు జన్ను.రాజు, దోమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పోయిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలి

- ఎవరైనా దాతలు ఉంటే ముందుకు రావాలి
- తండ సంఘ నాయకులు భీముడు

**నర్సింహులపేట ,శుభ తెలంగాణ :** నర్సింహులపేట మండల లోనినర్సిపురం బంజర లాలితండా కు చెందిన తల్లిదండ్రులు ఇద్దరు అనాధలు కావడంతో. ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు స్పందించి వారిని ఆదుకోవాలని ఆ తండ సంఘం నాయకులు భీముడు ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
గూగులోతు లక్ పతి ఆకస్మిక మరణంతో అనాథులైన ఇద్దరు పిల్లలు . నరసింహపురం బంజర లాలితండలో గుగులోతు లక్పతి అను అతనికి గత 18 సంవత్సరాల క్రితం వివాహము అయినది ఇద్దరు మగ పిల్లలు. గత సంవత్సరము భార్య మంజుల ఆరోగ్యం బాగు లేక రెండు కిడ్నీలు ఫెయిల్ అయి భార్య మరణించినది. అదే దిగులుగా తన పిల్లలను చూసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్న సందర్భంలో గుగులోతు లక్పతి తనకు కూడా రెండు కిడ్నీలు ఫెయిల్ అయి హఠాత్తుగా మరణించడం జరిగింది ప్రస్తుతం పిల్లలు 13. 15 సంవత్సరం కలిగిన పిల్లలు అనాదులై ఉన్నారు వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని పిల్లలు వేడుకుంటున్నారు.



## నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ప్రమాణ స్వీకారానికి బయలుదేరిన బిజెపి నాయకులు



**టేకులపల్లి జూలై 21 శుభ తెలంగాణ :**ఇల్లందు నియోజకవర్గంలో బీజేపీ నాయకులు హైదరాబాద్ లో జరిగే బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి గారి ప్రమాణ స్వీకారానికి ఇల్లందు నియోజక వర్గం నుండి కన్వీనర్ బాలాగాని గోపి బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి. హతిరం నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు సోమసుందర్ భూక్యా శ్రీను నాయక్ జిల్లా నాయకులు రామచందర్ నాయక్ యువమోర్చ మాజీ అధ్యక్షుడు మురళీకృష్ణ కామేపల్లి మండల అధ్యక్షులు జరూపులా రామారావ్ ఇల్లందు రూరల్ మండలం అధ్యక్షులు జారుపులా రాంచందర్ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షుడు పార్వతి బాలాజీ నాయక్ క్రిష్ణ బాల కొటేష్ తదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు బయలుదేరి వెళ్ళారు

# మాజీ డిప్యూటీ సీఎం కు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన

రాయికోడ్ మండల్ల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఏ ప్రభాకార్



**శుభ తెలంగాణ జూలై 21(రాయికోడ్ :** ఆందో నియోజకవర్గం రాయికోడ్ మండల పరిధిలోని సంగీతం గ్రామానికి చెందిన రాయికోడ్ మండల యూత్ అధ్యక్షులు ప్రభాకర్ మాజీ డిప్యూటీ సీఎం పద్మిని దామోదర్ రాజనర్సింహ గారికి వారి నివాసంలో పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి



**(కంగ్టి జులై 22 శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలపరిధిలోని చౌకన్పల్లి గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి శుక్రవారం రోజు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ చారి మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో ఏఏ పంటలు వేశారో అడిగి తెలుసుకున్నారు. పంటలకు ఏదైనా చీడపీడలు, దోమకాటు వంటి సమస్యలు సంభవించాయని పరిశీలించారు. అలాగే పంట వేసినా రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయాలని ఏవో లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగేందర్, సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

## భారీ నుండి అతిభారీ వర్షాల దృష్ట్యా మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని

- పెద్దవంగర మండల ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు.



**శుభ తెలంగాణ జూలై 21(పెద్దవంగర మండల :** సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాల వలన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, రానున్న రెండు, మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన సందర్భంగా, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటికి వచ్చి అనవసరమైన బాధలు పడోద్దని ప్రజలను కోరారు. అదేవిధంగా కరెంటు స్తంభాలను,ఎలక్ట్రికల్ వస్తువులను తాకరాదని, చెరువులు,కాలువల వద్దకు చేపలు పట్టడానికి కూడా వెళ్లవద్దని, కూలిపోయే స్థితిలో ఉన్న చెట్ల దగ్గర మరియు స్థలాలలో ఉండి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.
రైతన్నలు పొలంలో ఉన్న కరెంటు స్తంభాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని అన్నారు.
ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని, వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.
అన్ని శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు...

# లోతట్టు ప్రాంతాల ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండాలి

- ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి.




**భద్రాచలం జులై 21 శుభ తెలంగాణ :**గోదావరి వరద ముంపు ప్రాంతాల ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండాలని మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా శుక్రవారం భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు గోదావరి నది వరద ముంపు ప్రాంతాల్లో పనిచేసే పోలీసు అధికారులతో సమావేశమయ్యారు.

## విద్యుత్ సౌకర్యం కల్పించాలంటూ ఎమ్మెల్యేకు వినతి పత్రం

**టేకులపల్లి జూలై 21 శుభ తెలంగాణ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కేంద్రంలోని కే జి బి వి కి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే వినతిపత్రం ఇచ్చిన టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిషోర్ సింగ్ భూక్యా. సి డి పి నిధులనుండి నాలుగు లక్షల పదహారు వేలు మంజూరి పెట్టమని పంచాయతీరాజ్ డి ఈ కి చెప్పానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బి.సంతు,బి.శాంతి, జ్యోతి, లక్ష్మీ,కనకమ్మ,సుహాసిని, సీత,జిల్లా కార్యదర్శి జయరాజు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన విడిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ గౌడ్



**శుభ తెలంగాణ :**బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండల కేంద్రంలో శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన వి డి సి సభ్యులు. గోవర్ధన్ గౌడ్ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని కలిసి గ్రామంలో ఉన్నటువంటి అభివృద్ధి పనుల గురించి వివరించారు. దేవుడు నుండి చెరువు వరకు సీసీ డ్రైనేజ్, నేషనల్ హైవే రోడ్డు రహదారిపై విద్యుత్తు స్తంభాల ను ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే పై తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని చీకటి ఉండడంతో ప్రమాదాలు తెలియడం లేదని మంత్రి దృష్టి తీసుకువెళ్లడంతో నేషనల్ హైవే అధికారులకు విద్యుత్ ఏర్పటు చేయాలని ఆదేశించారు. గ్రామ యువకులకు జీమ్. కావాలని కోరడంతో వెంటనే స్పందించిన మంత్రి ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులకు నిధులు మంజూరు చేయాలని ఆదేశించారు. వి డి సి సభ్యులు అడిగిన అభివృద్ధి పనులను మంజూరు చేయడంతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిట్టాపూర్ గ్రామానికి లిఫ్ట్ మంజూరు కావడం జరిగిందని కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేవని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వి డి సి అధ్యక్షుడు ఇంకొల్ల రాజన్న. కొమ్ము రాజేశ్వర్. ప్రవీణ్ గౌడ్, రాజనందం సాగర్, టిఆర్ఎస్ ప్రెసిడెంట్ న్యాయానంది సాయన్న యూత్ ప్రెసిడెంట్ కుప్పకంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి మహిళల నగ్న ఊరేగింపుకు పాల్పడడం సిగ్గుచేటు

- బిజెపి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి
- కెవిపిఎస్ డిమాండ్

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**బీజేపీ పాలిత మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని
ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ మణిపూర్ బీజేపీ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంగం కెవిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు కురంది సురేష్ మందుల యాకుబ్ డిమాండ్ చేశారు అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ
మూడు నెలలుగా మణిపూర్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టి పదుల సంఖ్యలో ప్రాణాలు బలిగావటానికి మతోన్మాద బిజెపి సర్కార్ వైఫల్యమేనన్నారు.
ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగింపుకు పాల్పడడం సిగ్గు చేటన్నారు ఆ దుండగులను బిజెపి ప్రభుత్వం రెచ్చగొట్టిన విద్వేషాల వల్లే ఈ ఘటన జరిగిందన్నారు. మూడు నెలలుగా నోరు మెదపని ప్రధాని నరేంద్ర మోడీ సుప్రీంకోర్టు చెంప చెల్లుమనేలా వార్నింగ్ ఇచ్చిన తర్వాత మౌనం వీడి మాట్లాడాడని చెప్పారు.
మణిపూర్లో నరమేధానికి బిజెపి అనుసరించిన విధానాలే కారణమన్నారు అనునిత్యం భారత మాతాకీ జై అంటూ భారత మహిళలను నగ్నంగా ఊరేగించడం అది బిజెపి పాలిత రాష్ట్రాల్లో వారి నీచపు సంస్కృతికి నిదర్శనం అని చెప్పారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ సంఘటనలు రోజురోజుకీ పెట్టరేగిపోతున్నాయని విమర్శించారు. బేటి బచావో బేటి పడావో అని మాట్లాడుతున్న మోడీ మహిళలు నగ్నంగా ఊరేగింపు చేస్తే ఎందుకు నోరు విప్పలేదన్నారు.



పౌర సమాజం మేల్కొని ఈ మతోన్మాద పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని నగ్నంగా ఊరేగించిన దుండగులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.
ఈ సంఘటన ప్రపంచ దేశాల ముందు మన దేశం పరువు తీసింది అన్నారు ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని వారు కోరారు.

# ఎంటిఎం లేక ఖాతాదారుల తీవ్ర అవస్థలు...

- ఖాతాదారుల అవస్థలు పట్టించుకోని సెంట్రల్ బ్యాంకు మేనేజర్...
- బ్యాంకు లో కనీస సౌకర్యాలు లేక ఖాతాదారుల తీవ్ర అవస్థలు...
- ఏటీఎం వార్షిక చార్జీల పేరుతో ఖాతాదారుల వద్ద అడ్డగోలుగా దోపిడీ...




**శుభ తెలంగాణ :జూలై 22 (బచ్చన్నపేట మండల :**జనగాం జిల్లా బచ్చన్నపేట మండలం లో 26 గ్రామాలకు పెద్ద దిక్కుగా ఉన్న సెంట్రల్ బ్యాంకు అఫ్ ఇండియా బ్యాంకు ఏటీఎం గత కొద్ది నెలలుగా మూసివేయడం తో ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దిక్కు తోచని పరిస్థితులలో బ్యాంకు నుండి డబ్బులు తీసుకోవడానికి ఖాతాదారులు బారులు తీరుతున్నారని తీన్మార్ మల్లన్న టీం , జనగాం జిల్లా అధ్యక్షులు సామాజిక సేవా కార్యకర్త తుప్పతి శ్రీనివాస్ మండిపడ్డారు. నిత్యం ఈ బ్యాంకుకు వందల సంఖ్యలో ఖాతాదారులు వచ్చి నగదు లావాదేవీలు చేస్తుంటారని, బ్యాంకు వద్ద ఎటిఎం సౌకర్యం లేక కనీస సౌకర్యాలు లేక ఖాతాదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని , సీనియర్ సిటిజెన్ కు కనీసం కుర్చీలు లేక ఇబ్బందులు పడుతుంటే బ్యాంకు మేనేజర్ ఖాతాదారుల అవస్థలు పట్టించుకోకుండా ఉండడమే గాక ఏటీఎం పునరుద్ధరణ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, వేలాది మంది ఖాతాదారుల నుండి కనీస నిల్వ వెయ్యి రూపాయలు తీసుకొని , డెబిట్ కార్డు ఇచ్చి ఏటీఎం వార్షిక చార్జీల పేరు తో అడ్డగోలు దోపిడీ చేస్తూ ఖాతాదారులను పట్టించుకోకపోవడం సరి కాదని , వెంటనే ఏటీఎం పునరుద్ధరించి , బ్యాంకు లో కనీస సౌకర్యాలు కల్పించాలని లేని యెడల సెంట్రల్ బ్యాంకు జోనల్ కార్యాలయం తో పాటు ఆర్ బి ఐ స్థాయిలో పిర్యాదు చేస్తామని డిమాండ్ చేసారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**శుభ తెలంగాణ :**మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్ సమస్యల గురించి శుక్రవారం వేల్పూర్ క్యాంప్ ఆఫీసులో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఫీల్డ్ అసిస్టెంట్లు కలిశారు. అనంతరం మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ సమస్యల గురించి సీఎం కెసిఆర్ దృష్టిలో ఉందిని సీఎం కెసిఆర్ సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఫీల్డ్ అసిస్టెంట్స్ అధ్యక్షులు గడచంద అనిల్ ,ఉపాధ్యక్షులు గోల్కొండ మహేష్,మద్దుల బాబు, బడిగిరి అనిల్, కిషోర్, రాజనర్సయ్య, మధు, భూమేష్,శ్రీకాంత్, షాదుల్ల,సంతోష్, రామకృష్ణ, రాజన్న, రమేష్, పాల్గొన్నారు.

## వచ్చే నెలలో బాల్కొండ నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ

ప్రారంభ ఏర్పాట్లపై నియోజకవర్గ అన్ని మండలాల తహిసిల్దార్లతో మంత్రి వేముల సమీక్ష



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలో నిర్మాణం పూర్తి అయిన డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చే నెలలో(ఆగస్టు) అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,గృహ నిర్మాణ , శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.బాల్కొండ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో నిర్మాణం పూర్తి అయిన,చివరి దశలో ఉన్న,పురోగతిలో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలపై శుక్రవారం నాడు ఆర్డీవో, అన్ని మండలాల తహిసిల్దార్లతో మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు.నిర్మాణం పూర్తి అయిన,పురోగతిలో ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్ల వివరాలు మండలాల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతర్గత సి.సి రోడ్లు,డ్రైన్లు,డ్రింకింగ్ వాటర్,ఎలక్ట్రిసిటీ ఇతర మౌళిక సదుపాయాల కల్పనపై అధికారులకు పలు సూచనలు చేసారు. ఫినిషింగ్ వర్క్స్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇండ్లతో పాటు,నిర్మాణ చివరి దశలో ఉన్న ఇండ్లు ఈ నెల ఆఖరు వరకు సిద్దం చేసి ఆగస్టులో లబ్ధిదారులకు పంపిణీ చేసేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని వారికి ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేకుండా లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి మరోమారు అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమీక్షలో ఆర్డీవో వినోద్ కుమార్,బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లు,ఆర్ అండ్ బి ఎ.ఈ నర్సయ్య,మంత్రి ఓఎస్డి విజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కోటపాటి నర్సింహనాయుడు,బద్ధం ప్రవీణ్ రెడ్డి, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోచేయూత అందజేత..




**శుభ తెలంగాణ :**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మర్గల వైష్ణవి అనే విద్యార్థికి కళాశాల పీజు 45000వేల రూపాయల చెక్ నుచేయుతగా శుక్రవారం నాడు ఆర్మార్ క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్(సీ ఇ సి)మూడవ సంవత్సరం చదువుతున్న పిట్లం కు చెందిన మర్గల వైష్ణవి కి అందజేశారు., ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైష్ణవిని అభినందించారు, పాలిటెక్నిక్ అనంతరం ఉన్నత విద్య కొరకు క్లబ్ తరపున కోసం మేము అండగా ఆర్థిక సహాయం అందచేస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కిషన్,సభ్యులు వేణుగోపాల్, శ్రీమతి రజని,లక్ష్మీనారాయణ, రాజు సెట్,బెజగమ్ శేఖర్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా

సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

టి పి సి సి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి



జమాల్పూర్ అరుణ్ కుమార్, చింత విజయ, సిఆర్పిఎఫ్ శీను, కుమార్, స్వప్న, జయమ్మ , తదితరులు పాల్గొన్నారు

**శుభ తెలంగాణ జులై 22 ( మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా** :మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కాప్రా మండల్ జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల ఎదుట కెసిఆర్ కూరగాయల మార్కెట్ బాధితులు, 62 మంది కుటుంబాలు గత తొమ్మిది రోజుల నుండి దీక్ష చేస్తున్న వాళ్ల గురించి పట్టించుకునే నాధుడు లేడు. వాళ్లకు సంఘీభావన తెలపడానికి టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి దీక్ష చేస్తున్న బాధితులతో మాట్లాడి వాళ్లకు అండగా ఉంటా, న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాను అని సర్వేనెంబర్ 613 ,614 బాధితుల కుటుంబాలకు సమస్య పరిష్కారమయ్యేంతవరకు మా మద్దతు ఉంటుందని,రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే,మూడు నెలలలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరిశెట్టి కిరణ్, బుద్ధనేని అనంతలక్ష్మి,గండి సునీత,గజ్వేల్ శంకర్, బాలరాజ్ గౌడ్,గంగపుత్ర నర్సింగ్,

## సిఐ పనిధర్ కు అంబేద్కర్ చిత్రపటం బహుకరణ.

ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిళ్ళ పీరయ్య.



**శుభ తెలంగాణ** :గూడూరు మండల సిఐ గా బాధ్యతలు చేపట్టిన సిఐ ఫణిదరును ఎం ఎస్ పి జిల్లా కోఆర్డినేటర్ గుగ్గిల.పీరయ్య కలిసి పుష్పగుచ్ఛంతోపాటు ఆయనకు శాలువాతో సత్కరించి, అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరణగా అందజేశారు. గుగ్గిళ్ళ పీరయ్య మాట్లాడుతూ ప్రజలకు నిత్యం సేవలందిస్తూ రక్షణ కల్పించడమే ఆయన ధ్యేయం అంటూ సేవలు చేస్తున్న మహోన్నత అధికారి సిఐ ఫనిధర్ ను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు మైదం. రవి, జన్ను.రాజు, బొడ్డు.రాములు, సైదులు, సురేష్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## 16 రోజు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు

- పి వై ఎల్ నోముల భానుచందర్ టెక్స్ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి రాంసింగ్




**టేకులపల్లి జులై 21 శుభ తెలంగాణ** :టేకులపల్లి గ్రామపంచాయతీ సమ్మెకు మద్దతుగా 16వ రోజు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేసిన తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు బి. రాంసింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం మెండి వైఖరి విడనడలని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు సమ్మెకు మా యూనియన్ మద్దతు ఉంటుంది అని ఆయన హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, జె. ఏ. సి మండల చైర్మన్ మూడు. బిచ్చు, మండల కన్వీనర్ యస్. నాగేశ్వరరావు, జిల్లా జే. ఏ. సి. నాయకులు సతీష్, మండల కో- కన్వీనర్ కే. అన్నజీ, ఎర్రయ్య, వెంకటచారి, అశోక్, భాస్కర్, యం. వెంకటేశ్వర్లు, నదీమ్, వెకటమ్మ , ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## భౌరంపేట్ లోని చెరువుల కుంటలను పరిశీలించిన కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి...



కుత్బుల్లాపూర్ **జులై 21 శుభ తెలంగాణ** :గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని చెరువులు నిండి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించారు. చెరువు కుంటల యొక్క ప్రమాదకర పరిస్థితులను ఇరిగేషన్ అధికారులు డిఈ కి ఏఈ కి ఫోన్ లో తెలియజేసారు. అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ రేపు తప్పకుండా వచ్చి పరిశీలిస్తామని తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ 16వ వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నె శేఖర్ , బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పర్శ మహేష్ యాదవ్ , ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు చెరువుల తలపిస్తున్న పత్తి పంట పొలాలు

**శుభ తెలంగాణ జూలై 21 (రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోనివివిధ గ్రామాలతోపాటు ధర్మాపూర్ గ్రామంలో పంట పొలాలు నీట మునిగాయి వర్షపు నీరు పత్తి పొలాల్లో ఉండడం వల్ల పత్తి పంట చెడిపోవడం జరుగుతుంది, అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే నీట మునిగిన పత్తి పంటను వివరాలను సేకరించి ప్రభుత్వం నుండి సహాయం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




## ఎలక్ట్రానిక్ యంత్రాల (ఈవీఎం ) ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు



తహసీల్దార్ ఆధ్వర్యంలో ఈవీఎంపై అవగాహన

(కంగ్టి జులై 22 శుభ తెలంగాణ :సంగారెడ్డి జిల్లా నారాయణాయఖేడ్ నియోజకవర్గం మండల కేంద్రమైన కంగ్టి తహసిల్దార్ ఆఫీస్ లో శుక్రవారం రోజుఎలక్ట్రానిక్ యంత్రాల (ఈవీఎం ) ఓటింగ్ ఓటింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు, సాధరణ ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రజలకు ఈవీఎం ఓటింగ్ పై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు ఈవీయంలో వాడే సాంకేతికపై తహసిల్దార్ ప్రవీణ్ పలు అనుమానాలు నివృత్తి చేశారు, ఎవరైనా బలవంతంగా నిబంధనలకు విరుద్ధంగా ఓట్లు వేయాలని ప్రయత్నిస్తే మెషిన్ పనిచేయకుండా చేసేలా ఈవీఎంపై ఓ బటన్ కూడా ఉందన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఐకెపి సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

## యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన

### యడ్లపాడు మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు గారు

**శుభ తెలంగాణ (చిలకలూరిపేట) జూలై 22** ప్రకాశం జిల్లా, కనిగిరి నియోజకవర్గం ఎర్ర బోయినపల్లి క్యాంపు సైట్లో యువగళం పాదయాత్ర కు సంఘీభావం తెలుపుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు గారు.యడ్లపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళుతూ చురుకుగా పనిచేస్తున్నందుకు పార్టీ పటిష్టత కు కృషి చేస్తున్నందుకు నారా లోకేష్ గారు అభినందించారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం నిర్ణయాత్మకంగా, క్రియాశీలకంగా, పనిచేయాలని పలు సూచనలు, సలహాలు నారా లోకేష్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు కుర్రా అప్పారావు గారు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు గారు, పుదోట రాజేష్ గారు తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు చర్యలు అంటే ప్రచారం కాదు నిధులు కేటాయించాలి.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ** :ముందస్తు చర్యలు చేపట్టడం అంటే ప్రచారం కాదని నిధుల కేటాయింపు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తిచరు. భద్రాచలం పట్టణంలోని ముంపు ప్రాంత కాలనీలను, పునరావాస కేంద్రాలను సిపిఎం బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమీక్షలు నిర్వహించటం, పునరావాస కేంద్రాలకు ఫ్లెక్సీలు కట్టడం, ప్రచారం చేయటం, ముందస్తు చర్యలు కాదని తక్షణమే ఆయా శాఖలకు నిధులు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు రాబట్టేందుకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బాధ్యత తీసుకోవాలని అన్నారు. భద్రాచలం పట్టణానికి గోదావరి ముంపు నుండి రక్షణ కవచంగా ఉన్న కరకట్ట పొడిగించి, పెంచడానికి కావలసినటువంటి నిధులు మంజూరు చేయడలో రాష్ట్ర ప్రభుత్వం మేన మీసాలు లెక్కపెడుతోందని విమర్శించారు. కనీసం ముందస్తు చర్యలలో భాగంగా కరకట్ట స్లూయిజులు,

## ఓటర్లకు అవగాహన కోసం ఈవీఎం ప్రదర్శన



**యాచారం,జూలై 21 శుభ తెలంగాణ** :ఓటర్లకు అవగాహన కలిగించడానికి ఈవీఎం ప్రదర్శన కేంద్రాన్ని యాచారం మండలంలోని మంతన్ గౌరెల్లి గ్రామంలో మండల డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ,గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తో కలసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల దృష్ట్యా ఈవీఎం, వివి ప్యాట్లపై ఓటర్లకు అవగాహన కలిగి ంచడానికి ఈవీఎంల ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభి ంచమని అన్నారు. ఈవీఎం అంటే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ అని. ఈ మిషన్ ఓట్లు వేయడానికి, ఓట్ల లెక్కించడానికి ఉపయోగిస్తారని అన్నారు. ఈవీఎం రెండు యూనిట్లైన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్లతో అనుసంధానం చేస్తారన్నారు.

మిషన్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లు లేదా గుర్తుల పక్కన ఉన్న బటన్ నొక్కి ఓటు హక్కును ఉపయోగించుకోవలని తెలిపారు. వివిపాట్ అంటే ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్ అన్నారు. ఓటింగ్ యంత్రంతో అనుసంధానమై ఓటర్లు తమ ఓటు సరిగ్గా వేయబడిందని నిర్ధారించడానికి హాయపడుతుందన్నారు. ఇందులో అభ్యర్థి పేరు, పార్టీ, గుర్తు కలిగి ఉంటుందన్నారు. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున అర్హత గల ప్రతి ఓటర్ ఓటర్ జాబితాలో ఓటరుగా నమోదు చేసుకో వాలని,ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆర్ టి సీ డ్రైవర్ నిర్లక్ష్యం తో ఇర్విన్ గ్రామ వాసికి పెద్ద ప్రమాదం



**రంగారెడ్డి జిల్లా (శుభ తెలంగాణ** :రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఇర్విన్ గ్రామానికి చెందిన ఉడుతల కృష్ణయ గౌడ్ శుక్రవారం ప్రయాణ నిమిత్తం బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తుండగా అమనగల్ బస్టాప్ లో దిగి ఇర్విన్ రూట్ కు వస్తుండగా అచంపేట్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం తో బస్సు వెనుకాల టైర్స్ కాళ్లపై వెళ్లడంతో కృష్ణయ రెండు కాళ్లు నుజ్జు నుజ్జు కావడం జరిగింది ఇది కచ్చితంగా డ్రైవర్ నిర్లక్ష్య మే అని అక్కడున్న ప్రయాణికులు వాపోతున్నారు వివరాల్లోకి వెలితే తాటి చెట్లు ఎక్కి కుల వృత్తి చేసుకొని కుటుంబని పోసించే కృష్ణయ గౌడ్ కుల వృత్తి చేయలేని పరిస్థితి ఇప్పుడు ప్రభుత్వం అతని అన్ని విధాలుగా అతని కుటుంబని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మరియు ఇర్విన్ గ్రామ ప్రజలు కోరుతున్నారు

## బీసీ హాస్టల్ వసతి గృహాలను సందర్శించిన ఎన్ ఎస్ యు ఐ బృందం

పాలకుర్తి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు డి హరి గోపాల్ ఆధ్వర్యంలో



**శుభ తెలంగాణ :** జనగామ జిల్లా కొడకండ్ల మండలంల కేంద్రం లో ఉన్నటువంటి బాయ్స్ బీసీ వసతి గృహాల్లో విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ బృందం వసతి గృహాన్ని సందర్శించి అక్కడున్నటువంటి విద్యార్థులతో మాట్లాడి వారు పడుతున్నటువంటి ఇబ్బందులు సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది, విద్యార్థులు ముఖ్యంగా వారికి సరైన ఉదయం పూట పెట్టేటటువంటి అల్పారాలను ను పెట్టకపోవడం అదేవిధంగా సాయంత్రం ఇచ్చేటువంటి స్నాక్స్ కూడా రోజువారీగా ఇవ్వకపోవడం తో మరియు టాయిలెట్స్ శుభ్రంగా లేకపోవడం ముఖ్యంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని తెలియజేయడం జరిగింది, పాలకుర్తి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు డి హరి గోపాల్ గౌడ్ మాట్లాడుతూ సంబంధించినటువంటి వార్డెన్ వెంటనే స్పందించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని మరియు విద్యార్థుల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని పాలకుర్తి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం ఎన్ ఎస్ యు బృందం ఐ ఉపాధ్యక్షుడు పి వంశీ గౌడ్, ప్రధాన కార్యదర్శి కోలా నరేష్ గౌడ్ ఎన్ ఎస్ బి ఐ కార్యదర్శి వీరదాసు వినయ్, సోమేష్ బండారి, తదితరులు పాల్గొన్నారు,

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com